సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 9 జులై 2025

పేజీలు 8



ఏది జీవితం...?





అగ్నివీర్ వాయు

# 14582 పోస్టులతో..
# ఎస్ఎస్‌సి సిజిఎల్-2025

జాగ్రఫీ ★ జనరల్ స్టడీస్ ★ పాలిటీ ★ రీజనింగ్




ఎకానమి

ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్,
స్కాన్ చేయండి




కరెంట్ అఫైర్స్

# ఏది జీవితం.. ఏది మృత్యువు..?

## ఓ మహర్షి... ఓ మనీషి...

జీవితంలో సంభవించే ప్రతీదీ మనవల్ల జరగదు. మనకు జరగదు. కానీ చర్యలు జరగకుండా మాత్రం మనం జాగర్త పడవచ్చు. ఒక్కటి మాత్రం నిజం. జీవితం సాఫీగా సాగదు. అసలేమీ బాధ్యతలు, విధులు లేకుండా ఉన్నట్లయితే కొంతమేరకు సాఫీగా జరగవచ్చు. కానీ పూర్తిగా సాఫీగా జీవితం సాగదు.

ఒకరి మీద మనం ఆధారపడి బతికినన్ని రోజులు మనకు జీవితం గురించి అంతగా తెలియదు. కారణం ఇక్కడ బరువు మోసేవారు వేరు, భరిస్తున్నవారు వేరు, అనుభవిస్తున్నవారు వేరు. ఎప్పుడయితే మనం బరువు బాధ్యతలు మోయడం ప్రారంభిస్తామో అప్పుడు జీవితం మనకు మెల్లమెల్లగా నేర్పించడం ప్రారంభిస్తుంది. ఈ నేర్చుకోవటం అనేది మనం ఎలా తీసుకుంటామో అన్న దానిపై మన ప్రజ్ఞా పాఠవాలు ఆధారపడి ఉంటాయి. నేర్చుకోవటం అనే ప్రక్రియ ప్రారంభమయినపుడు భౌతిక మానసిక సంఘర్షణలు తప్పనిసరిగా ఉంటాయి. తెల్లారి లేస్తే మనం సంచరించవలసినది అడవిలో కాదు, మానవ సమాజంలో తిరగాలి. అడవిలో అయితే అక్కడున్న జంతువులను బట్టి వ్యూహాలు మార్చుకుంటాము. ఎందుకంటే పాము కాటేస్తుంది, పులి మింగేస్తుంది, ఎలుగుబంటి చీరేస్తుంది.. ఇలా వాటి స్వభావాలు మనకు ముందే తెలుసు కనుక వాటికనుగుణంగా మనం వ్యూహాలను మారుస్తాము లేదా జాగర్త పడతాము. ఆ జంతుజాలం కూడా వాటి సహజ స్వభావానికి వ్యతిరేకంగా అస్సలు ..అస్సలు అంటే అస్సలు ప్రవర్తించవు.

కానీ.. మనిషి స్వభావం గుర్తెరగాలంటే బహుశా ఆ దేవుడికి కూడా సాధ్యం కాదు. మనమెంత?మహా మనకు ఏమి తెలుసంటే మనిషి సంఘజీవి. సంఘం లేకుండా ఉండలేడు. కానీ మనిషిలో మల్టీ డైమన్షనల్స్ ఉంటాయి. అపరిచితుడు లాగా ఎప్పుడు, ఎక్కడ, ఎలా రియాక్ట్ అవుతాడో, ఎలా మాట్లాడుతాడో, ఎదుటివాళ్ళు చెప్పే విషయాన్ని ఎలా తీసుకుంటాడో కూడా అంచనా వేయలేము. ఒక్కోసారి వైల్డ్‌గా రియాక్ట్ అవుతాడు. ఒక్కోసారి మృదువుగా స్పందిస్తాడు. కనుక మృగాల కన్నా మనుషులే ప్రమాదకారులు. సత్తెకాలపు మనుషులు, సిద్ధాంతాలను పట్టుకొని వేలాడేవారు ఏదో కొద్ది మంది తప్పించి, జనాలందరూ నేడు అంతుబట్టకుండానే ఉంటారు.

మరికొందరుంటారు.. ఈ భయంకరమయిన సమాజంలో తెలివిగా తప్పించుకొని ఈదుకుంటూ బ్రతికేవారు. ఇది చాలా కష్టసాధ్యమయిన విషయం, కానీ తప్పదు. బతకాలంటే ఈ ప్రక్రియ తప్పదు అనేది వారి వాదన. 80 సంవత్సరాల ఇద్దరు వృద్ధులను గనుక మనం తీసుకుంటే, ఒకరి జీవితం వారు నిర్ధేశించుకున్నట్లు కొద్దో గొప్పో తేడాతో నడిచింది. మరొకరి జీవితం కష్టాలు,

**జీవితం సమస్యల వలయం...సాఫీగా సాగదు. ఏదైనా గట్టి సమస్య ఎదురైతే ప్రత్యామ్నాయాలు వెదకాలి. తమనో, ఎదుటివారినో నిందించుకొంటూ కూర్చోకూడదు. సమస్యకి భయపడితే భయం మనలను భయపెట్టి చంపేస్తుంది. తెగించి అడ్డంగా నిలబడితే సమస్యలు వాటికవే పారిపోతాయి. అందుకే సమస్యలు వస్తే ఎదుర్కొనే ధైర్యం ఇవ్వు దేవుడా..! అని కోరుకోవాలి.**



కడగళ్ళు, కన్నీళ్ళు, సమస్యలు. అయినా ఇతను 80 సంవత్సరాలకి వచ్చాడు, తనూ వచ్చాడు. కానీ మొదటి వృద్ధుడి జీవితంలో చెప్పుకోదగ్గ అంశాలు తాను పుస్తకం రాయడానికి లేవు. కానీ రెండో వృద్ధుడి జీవితంలో రకరకాల మ్యాజిక్‌లు, ఒక ఉద్గ్రంథం రాయడానికి ఉపకార సాధనాలు అయ్యాయి. అవి భవిష్యత్ తరాలకి మార్గదర్శకాలు అయినాయి.

బండి సాఫీగా రోడ్డుపై వెళ్తోంది.. వెళ్ళినంత వరకు నడిపిస్తాం. సడన్‌గా చక్రం ఊడిపోతే లేదా ఏదైనా గట్టి అవాంతరం ఎదురైతే ప్రత్యామ్నాయాలు వెదకాలి గానీ తమకు తాము నిందించుకుంటే, నిందించుకొని కూర్చుంటే రాత్రవుతుంది. క్రూరమృగాలు సంచరిస్తాయి. కనుక జీవితం సాఫీగా సాగదు. నా మిత్రుడన్నట్లు 'సమస్య వస్తుందనే భావించి ముందుకు సాగాలి. అలా ఫీలయ్యి సాగితే ఆ సాగడం అనేది సాఫీగా జరిగిపోతే మంచిదే. అందరూ హ్యాపీస్. కానీ ఒక వేళ సమస్య వచ్చిందనుకోండి, ఆ సమస్య వస్తుందని మనం ముందే ప్రిపేరయి ఉంటాం కాబట్టి దాని పరిష్కరించుకొని ముందుకు సాగుతాము. అంతిమంగా విజేతలవుతాము. మనం పొద్దున్నే మంచంపైనుండి దిగేటపుడు 'దేవుడా నాకు ఈ రోజు ఎలాంటి సమస్యలు ఇవ్వవద్దు! అని కోరుకోవటం మూర్ఖత్వం. కానీ సమస్యలు వస్తే ఎదుర్కొనే ధైర్యం ఇవ్వు దేవుడా! అని కోరుకోవడం ఉత్తమం.

విచిత్రం చెప్పనా! ఒక్కోసారి ఒకేరోజు రెండు, మూడు సమస్యలు వెంటవెంటనే వచ్చి ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. నాడీ వేగం పెరుగుతుంది. తట్టుకోలేని వారు గుండె పట్టుకొని డాక్టర్‌ల వద్దకు పరుగెడతారు. కొద్దిగా ఓపిక పట్టి ఆ సమస్యల తీవ్రతను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించుకుంటూపోతే, గాబరా పడకుండా మధ్యాహ్నం రెండింటికి ఒక్కసారి కొండంత అనుకున్న సమస్యలు దూదిపింజల్లా ఎగిరిపోయి హృదయం తేలికవుతుంది. ఇక్కడ కావలసింది ఓర్పు, కంగారు పడకుండా ఉండటం.

ఒకరోజున మూడు సమస్యలు వెంటవెంటనే వచ్చాయి. అలాగని ఒకరోజు వెంటవెంటనే మూడు శుభవార్తలు రావు. మహా అయితే ఒక్కటే వస్తుంది. ఇంక ఏం చేస్తాం? దానికే సంబరపడాలి. మళ్ళీ ఇక్కడ అతిగా సంబరపడకూడదు. పడ్డామా!, గుమ్మం దగ్గర సమస్య నిట్టనిలువుగా నిలబడి ఉంటుంది. ఉదాహరణకు 'ఒక రోగి శస్త్ర చికిత్స నుండి మేల్కొంటాడు. డాక్టర్ లోపలికి వెళ్ళి 'సరే!, నా దగ్గర ఇపుడు చెడువార్తలు, శుభవార్తలు రెండు ఉన్నాయి. ముందుగా నీకు ఏది కావాలి?' అని అడిగాడు. దీనికి ఆ రోగి 'డాక్టర్ సార్, నాకు ముందుగా చెడువార్త చెప్పు, అనంతరం శుభవార్త చెప్పండి. ఎందుకంటే చెడువార్త నన్ను ఒకవేళ కుంగదీస్తే, ఆ తరువాత మీరు చెప్పే శుభవార్త నన్ను తిరిగి పైకి తీసుకువస్తుంది, నాలో ప్రాణం నింపుతుంది, నాలో ధైర్యాన్ని నింపుతుంది. నాకు సానుకూలమయిన ఆలోచన అంటే చాలా ఇష్టం' అన్నాడట. డాక్టర్‌గారు అలానే చేసారు.

సాధారణంగా మనకు ప్రతికూల మార్పులు, వార్తలు, నిర్ణయాలు నచ్చవు. వాటిని ఆపలేము. కానీ కొంతమేరకు జాగర్తపడవచ్చు. ఒకవేళ వస్తే ఎదుర్కోవాలి. విలవిలలాడవద్దు. విలవిలలాడామా? రాలిపోతాము. ఆ...రానీ చూద్దాం..ఆ..రానీ చూద్దాం.. అంటూ ఎదురొడ్డాలి. మొన్నే ఒక సినిమా చూసాను.....'అన్నీ పోగొట్టుకున్నవాడిని కష్టాలు ఏమి చేస్తాయి' అంటుంది ఒక పాత్ర. సమస్యకి భయపడితే భయం మనలను భయపెట్టి చంపేస్తుంది. తెగించి అడ్డంగా నిలబడ్డాము అనుకోండి. సమస్యలు వాటికవే పారిపోతాయి. మరో మానసిక బలహీనుడిని చూసుకుంటాయి.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

---

14,582 పోస్టులతో.....

## ఎస్ఎస్‌సీ సీజీఎల్ 2025

ఉద్యోగార్థులకు భారీ గుడ్‌న్యూస్. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (SSC) కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ లెవల్ (CGL) ఎగ్జామ్ 2025 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 14,582 పోస్టులను భర్తీ చేయనుంది. ఈ ఎస్ఎస్‌సీ సీజీఎల్ 2025 పరీక్ష ద్వారా వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాల్లోని గ్రూప్-బీ, గ్రూప్-సీ విభాగాల్లోని ఖాళీలను భర్తీ చేయనున్నారు. అలాగే.. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆయా పోస్టులను బట్టి ఏదైనా డిగ్రీ, సీఏ/ సీఎంఏ/ సీఎస్/ పీజీ డిగ్రీ/ ఎంబీఏ లేదా తత్సమాన కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అభ్యర్థులు పూర్తి నోటిఫికేషన్‌ను చెక్ చేసుకోవడానికి, అప్లయ్ చేసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ https://ssc.gov.in/ చూడొచ్చు.

**భర్తీ చేయనున్న పోస్టులు :**

అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, ఇన్‌కమ్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్ సెంట్రల్ ఎక్సైజ్, ఇన్‌స్పెక్టర్ - ప్రివెంటివ్ ఆఫీసర్, ఇన్‌స్పెక్టర్ - ఎగ్జామినర్, అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ - ఆఫీసర్, సబ్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్ పోస్టులు, ఇన్‌స్పెక్టర్ (Inspector), సెక్షన్ హెడ్, అసిస్టెంట్/ అసిస్టెంట్ సెక్షన్‌ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ (Executive Assistant), రీసెర్చ్ అసిస్టెంట్, డివిజనల్ అకౌంటెంట్, సబ్ ఇన్‌స్పెక్టర్, సబ్- ఇన్‌స్పెక్టర్/ జూనియర్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్, జూనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్, స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్ గ్రేడ్-2, ఆఫీస్ సూపరింటెండెంట్, ఆడిటర్ (Auditor), అకౌంటెంట్ (Accounting), అకౌంటెంట్/ జూనియర్ అకౌంటెంట్, పోస్టల్ అసిస్టెంట్/ సోర్టింగ్ అసిస్టెంట్, సీనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్/ అప్పర్ డివిజన్ క్లర్క్‌లు, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్, ట్యాక్స్ అసిస్టెంట్ (Tax Assistant), సబ్ ఇన్‌స్పెక్టర్.

**ముఖ్యమైన సమాచారం :**



ఈ పోస్టులకు అప్లయ్ చేసుకోవాలనుకునే అభ్యర్థులు పోస్టులను బట్టి ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలి ఉండాలి.

వయసు- 2025 ఆగస్టు 1వ తేదీ నాటికి 18 నుంచి 30 ఏళ్లు ఉండాలి.

ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు పోస్టులను బట్టి రూ.29,200 నుంచి రూ.1,42,400 వరకు వేతనం ఉంటుంది.

**ముఖ్యమైన తేదీలు:**

ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం : జూన్ 9, 2025

దరఖాస్తులకు చివరితేది: జులై 4, 2025

ఫీజు చెల్లింపునకు చివరితేది : జులై 5, 2025

దరఖాస్తు సవరణ తేదీలు: జులై 9 నుంచి 11 వరకు

కంప్యూటర్ బేస్డ్ రాత పరీక్షలు (సీబీటీ 1) : ఆగస్టు 13 నుంచి 30 వరకు

కంప్యూటర్ బేస్డ్ రాత పరీక్షలు (సీబీటీ 2) : 2025 డిసెంబర్

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

**1. 2025 సంవత్సరానికి జి-77 హెూస్ట్ ఎవరు?**
ఎ. రిపబ్లిక్ ఆఫ్ ఉగాండా
బి. రిపబ్లిక్ ఆఫ్ గినియా సి. క్యూబా
డి. ఇరాక్
జవాబు : డి

**2. 2024 సంవత్సరానికి జి-77 హెూస్ట్ ఎవరు?**
ఎ. రిపబ్లిక్ ఆఫ్ ఉగాండా
బి. రిపబ్లిక్ ఆఫ్ గినియా సి. క్యూబా
డి. ఇరాక్
జవాబు : ఎ


**3. జి-77 గురించిన కింది ప్రకటనలో ఏది వాస్తవం?**
ప్రకటన 1) ఇది 15 జూన్, 1964లో స్థాపించబడినది.
ప్రకటన 2) అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షిస్తూ ఉమ్మడి ఆందోళన కలిగించే సమస్యలపై ఏకీకృత ఫ్రంట్‌ను నిర్మించడం.
ప్రకటన 3) అనధికారిక సమూహం కావడంతో, ఇది అధికారికంగా ఐక్యరాజ్య సమితి సంస్థలచే గుర్తించబడలేదు.
ప్రకటన 4) భారత్ మరియు చైనా జి-77 యొక్క సహ వ్యవస్థాపకులు.
ఎ. 1 మరుయు 4 మాత్రమే సరైనవి
బి. 3 మరియు 4 మాత్రమే సరైనవి
సి. 1,2 మరియు 3 మాత్రమే సరైనవి
డి. పైవన్నీ సరైనవే.
**జవాబు : సి**

**4. జి-77గ్రూప్‌కు సంబంధించి, ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి.**
1. భారతదేశం జి-77 సభ్యదేశాలలో ఒకటి.
2.జి-77 ఐక్యరాజ్య సమితిలో అభివృద్ధి చెందుతున్న దేశాలలో అతిపెద్ద అంతర్-ప్రభుత్వ సంస్థ.
3. ప్రస్తుతం గ్రూప్ ఆఫ్ 77లో 77 అభివృద్ధి చెందుతున్న దేశాలు సభ్యులుగా ఉన్నాయి.
4. మొదటి సౌత్ సమ్మిట్ 2000 సం.లో క్యూబాలోని హవానాలో రెండవ సౌత్ సమ్మిట్ 2005లో ఖతార్‌లోని దోహాలో జరిగింది. వీటిలో సరైనది గుర్తించుము.
ఎ. 1 , 2 సరైనవి
బి. 1,2, 3, 4 సరైనవి
సి. 3 , 4 సరైనవి
డి. 2 ,3 సరైనవి
**జవాబు : బి**

**5. జి-77 ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?**
ఎ. జెనీవా బి. న్యూయార్క్
సి. కంపాలా డి. కొలంబియా
జవాబు : ఎ

**6. జి-77 యొక్క డిమాండ్లు ఏమిటి?**
ఎ. ముడి పదార్థాల సరసమైన ధర
బి. సహజ వనరులపై నిజమైన నియంత్రణ
సి. మెరుగైన అభివృద్ధి సహాయం
డి. పైవన్నీ
జవాబు : డి

**7. జి-77 యొక్క ప్రధాన లక్ష్యం.**
ఎ.సభ్యదేశాల ఆర్థిక ప్రయోజనాలను ప్రోత్సహించడం
బి. ఉమ్మడి సమస్యల పోరుపై ఐక్య ఫ్రంట్ ఏర్పాటు
సి. ఐక్యరాజ్యసమితిలో మెరుగైన ఉమ్మడి చర్చల సామర్థ్యాన్ని సృష్టించడం
డి. పైవన్నీ
జవాబు : డి




## ప్రాక్టీస్ ప్రశ్నలు

**8. 2024లో ఉగాండాలో జరిగిన జి-77 యొక్క మూడవ సౌత్ సమ్మిట్ ప్రధాన థీమ్ ఏది?**
ఎ. దక్షిణ- దక్షిణ సహకారం
బి. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం
సి. ఎవరినీ వదిలి పెట్టవద్దు
డి. ఒకే భూమి, ఒక కుటుంబం, ఒకే భవిష్యత్తు
జవాబు : సి

**9. న్యూ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఆర్డర్ (ఎన్ఐఇఓ) యొక్క ప్రధాన లక్ష్యం ఈ క్రింది వానిలో**
ఎ. స్వయం సహాయం
బి. దక్షిణ దక్షిణ సహకారం
సి. రుణ సంక్షోభం, చెల్లింపుల బ్యాలెన్స్‌లో అసమతుల్యత మొ॥వి నిర్వహించడం
డి. పైవన్నీ
జవాబు : డి

**10. 2021 సంవత్సరానికి గ్రూప్ ఆఫ్ 77 కి ఛైర్మన్‌గా ఏ దేశం ఉంది?**
ఎ. అజర్ బైజన్
బి. రిపబ్లిక్ ఆఫ్ గినియా
సి. భారతదేశం
డి. యుగోస్లేవియా
జవాబు : బి

**11.జి-77 సమూహంలో ప్రస్తుతం ఎంతమంది సభ్యులున్నారు?**
ఎ. 144 బి. 154
సి. 124 డి. 134
జవాబు : డి

**12. భారతదేశంలో సమ్మిళితవృద్ధిని సాధించడానికి ఈ క్రింది వాటిలో ఏది కీలకమైన సవాలుగా ఉంది?**
ఎ. అధిక జనాభా వృద్ధి రేటు
బి. అవస్థాపన & సౌకర్యాల కొరత
సి. ఆదాయ మరియు ప్రాంతీయ అసమానతలు
డి. అధికస్థాయిలో విదేశీ పెట్టుబడుల ప్రవాహం
జవాబు : సి

**13. భారతదేశంలో అణగారిన వర్గాల్లో వ్యవస్థాపకతను ప్రోత్సహించడంపై దృష్టి సారించే ప్రభుత్వ చొరవ ఏది?**
ఎ. స్టాండ్ ఆఫ్ ఇండియా
బి. డిజిటల్ ఇండియా
సి. స్మార్ట్ సిటీస్ మిషన్
డి. మేక్ ఇన్ ఇండియా
జవాబు : ఎ

**14. అటల్ పెన్షన్ యోజన పథకం ప్రధాన లక్ష్యం ఏది?**
ఎ. గ్రామీణ పేద విద్యార్థులకు ఉన్నతవిద్యకై నిధులు సమకూర్చడం.
బి. సీనియర్ సిటిజన్లకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించడం
సి. దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న కుటుంబాలకు ఆహార సబ్సిడీ
డి. అసంఘటిత కార్మికులకు పెన్షన్ ప్రయోజనాలను అందించడం.
జవాబు : డి

**15. బేటీ బచావో బేటీ పఢావో పథకం ప్రధాన ఉద్దేశ్యం ఏది?**
ఎ. బాలికలను ఉన్నత ఉద్యోగాల్లో చేరేలా ప్రోత్సహించడం.
బి. బాలికల విద్య మరియు సంక్షేమం ద్వారా లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం.
సి. ఉన్నతవిద్యకై స్కాలర్‌షిప్‌లను అందించడం.
డి. పట్టణ ప్రాంతాల్లో బాలికల పాఠశాలను విస్తరించడం.
జవాబు : బి

**16. జాతీయ విద్యావిధానం 2020, ఈ క్రింది ఏ అంశంపై దృష్టి సారించడం ద్వారా సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహిస్తుంది?**
ఎ. నాణ్యమైన విద్యకు సార్వత్రిక ప్రాప్యత
బి. పాఠశాలల ప్రైవేటీకరణను ప్రోత్సహించడం.
సి. ఉన్నతవిద్యలో నాణ్యతాప్రమాణాలను పెంపొందించడం.
డి. సెకండరీ విద్యా ప్రమాణాలను పెంపొందించడం.
జవాబు : ఎ

**17. స్కిల్ ఇండియా మిషన్ లక్ష్యం**
ఎ. గ్రామీణ విద్యను ప్రోత్సహించడం
బి. ఉద్యమిత్వ నైపుణ్యాలను పెంచడం
సి. యువతకు ఉపాధి నైపుణ్యాలను పెంచడం
డి. రహదారుల నిర్మాణం.
జవాబు : సి

**18. సమ్మిళితవృద్ధి భావన ఈ క్రింది వాటిలో ఏ అంశాలతో దగ్గర సంబంధం కలిగి ఉంది?**
ఎ. సరళీకరణ
బి. ప్రైవేటీ కరణ
సి. ప్రపంచీ కరణ
డి. అవకాశాలకు సమాన ప్రాప్తి
జవాబు : డి

**19. ప్రధానమంత్రి కృషి సించాయి యోజనను భారత ప్రభుత్వం ఇటీవల ఏ ప్రయోజనం కోసం ప్రారంభించబడింది?**
ఎ. వ్యవసాయం మరియు నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం.
బి. భారతీయ యువతకు పరిశ్రమకు సంబంధించిన నైపుణ్య శిక్షణను పెంపొందించడం.
సి. మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం.
డి. ఇన్నోవేషన్ & స్టార్టప్‌ల వృద్ధి కోసం బలమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడం.
జవాబు : ఎ

**20.మురికివాడల్లోని ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రారంభించిన కార్యక్రమం ఏది?**
ఎ. గ్రామీణ ఆవాస్ యోజన
బి. రాజీవ్ ఆవాస్ యోజన
సి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన
డి. వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన
జవాబు : డి

## పధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిఎమ్ఎఫ్‌బివై)

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 18, ఫిబ్రవరి 2016న ప్రారంభించారు.
- రైతుల ఆదాయాన్ని స్థిరీకరించడంలో సహాయపడే పంట వైఫల్యానికి వ్యతిరేకంగా సమగ్ర బీమా రక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.
- ఈ పథకం వన్ నేషన్ - వన్ స్కీమ్ థీమ్‌కు అనుగుణంగా రూపొందించబడింది.
- ఇది జాతీయ వ్యవసాయ బీమా పథకం మరియు సవరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకం అనే రెండు పథకాలను భర్తీ చేస్తుంది.

**లక్ష్యాలు :**
1. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ళు, వ్యాధుల ఫలితంగా నోటిఫై చేయబడిన ఏదైనా పంట విఫలమైనపుడు రైతులకు బీమా కవరేజ్, ఆర్థిక సహాయం అందించబడుతుంది.
2. వ్యవసాయంలో కొనసాగేలా రైతుల ఆదాయాన్ని స్థిరీకరించడం.
3. వినూత్న మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు అనుసరించేలా ప్రోత్సహించడం.
4. వ్యవసాయ రంగానికి రుణ ప్రవాహాన్ని నిర్ధారించడం.

ప్రీమియం :
- అన్ని ఖరీఫ్ పంటలకు (ఆహారం మరియు నూనెగింజలు) 2% మరియు అన్ని రబీ పంటలకు 1.5% మాత్రమే ఏకరీతి ప్రీమియం రైతులు చెల్లించాలి.
- వార్షిక వాణిజ్య మరియు ఉద్యాన పంటల విషయంలో రైతులు చెల్లించవలసిన ప్రీమియం 5% ఉంటుంది.
- 2016-17లో ప్రారంభమైనప్పటి నుండి 56.96 కోట్ల దరఖాస్తులు రాగా 1,54,469 కోట్ల క్లెయిమ్‌లు చెల్లించబడ్డాయి.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

**ప్రపంచ శాంతికి ప్రపంచంలోనే ప్రముఖ కొలమానం గ్లోబల్ పీస్ ఇండెక్స్. గ్లోబల్ పీస్ ఇండెక్స్ (GPI)ను ప్రపంచ శాంతి సూచిక అంటారు. గ్లోబల్ పీస్ ఇండెక్స్ 2025 నివేదికను ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎకనామిక్స్ అండ్ పీస్ (IEP)అనే సంస్థ 2025 జూన్‌లో విడుదల చేసింది. ఈ నివేదికలోని వివరాలు పరిశీలిద్దాం ..**

- అంతర్జాతీయ థింక్-ట్యాంక్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఎకనామిక్స్ అండ్ పీస్ (IEP) ప్రపంచ శాంతి సూచిక నివేదికను సంకలనం చేసినది. ఈ నివేదిక ప్రపంచ జనాభాలో 99.7% మందికి నివాసంగా ఉన్న 163 దేశాలు మరియు భూభాగాలను వాటి శాంతియుత స్థాయిని బట్టి ర్యాంకును విడుదల చేస్తుంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా 163 స్వతంత్ర దేశాలు మరియు భూభాగాలను మూడు ప్రమాణాలుగా (సామాజిక భద్రత మరియు భద్రత కొనసాగుతున్న దేశీయ మరియు అంతర్జాతీయ సంఘర్షణ పరిధి మరియు సైనికీకరణ స్థాయి) వర్గీకరించబడిన 23 ప్రమాణల ఆధారంతో ప్రపంచ దేశాల శాంతియుత స్థాయిని నిర్ణయిస్తుంది.

**మొత్తం GPI ట్రెండ్ (2008-2023)**

- సిడ్నీ (ఆస్ట్రేలియా) కేంద్రంగా పనిచేస్తున్న ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎకనామిక్స్ అండ్ పీస్ ((IEP) సంస్థ గ్లోబల్ పీస్ ఇండెక్స్ ((GPI) 19వ ఎడిషన్‌ను విడుదల చేసింది.
- శాంతి భద్రతలు 94 దేశాలలో క్షీణించాయి, 66 దేశాలలో మెరుగుపడ్డాయి, 1 దేశంలో మార్పు లేదు. ఈ నివేదికలో ప్రదానంగా భద్రత, సంఘర్షణ మరియు సైనికీకరణ కొలమానాలను కవర్ చేసే దేశాల వార్షిక ర్యాంకింగ్.
- 2025 ఇండెక్స్‌లో భారతదేశం 2.229 స్కోర్‌తో 115వ స్థానంలో ఉంది. 2024లో 116వ ర్యాంక్ నుండి ఒక స్థానం మెరుగు పడింది. మొత్తం మీద ప్రపంచ శాంతి సూచిక మొదటిసారిగా 2008లో ప్రవేశపెట్ట బడినప్పటి నుండి దాని 23 సూచికలలో 17 దిగజారిపోయాయి.

**ప్రపంచ శాంతి సూచిక అంటే ఏమిటి?**

- ఇన్స్టిట్యూట్ ఫర్ ఎకనామిక్స్ అండ్ పీస్ (IEP) రూపొందించిన గ్లోబల్ పీస్ ఇండెక్స్ (IPI) అనేది ప్రపంచ శాంతియుతకు ప్రపంచంలోనే ప్రముఖ కొలమానం. ఈ నివేదిక శాంతి ధోరణులు, దాని ఆర్థిక విలువ మరియు శాంతియుత సమాజాలను ఎలా అభివృద్ధి చేయాలి అనే దానిపై ఇప్పటివరకు అత్యంత సమగ్రమైన డేటా ఆధారిత విశ్లేషణను అందిస్తుంది.
- సామాజిక భద్రత మరియు భద్రతా, రక్షణ స్థాయి, కొనసాగుతున్న దేశీయ మరియు అంతర్జాతీయ సంఘర్షణ పరిధి, మరియు సైనికీకరణ స్థాయి వంటి 23 గుణాత్మక మరియు పరిమాణాత్మక సూచికలా దారంగా శాంతి స్థాయిని కొలుస్తారు.
- ఐస్‌లాండ్ (1) వరుసగా 17వ సారి 1.095 GPI స్కోర్‌తో అత్యంత శాంతియుత దేశంగా కొనసాగు తుండగా, రష్యా (163) 2025లో మొదటిసారిగా 3.441 స్కోర్‌తో అత్యల్ప శాంతియుత దేశంగా ప్రపంచ స్థాయి సూచిక నివేదికలో తొలిసారిగా నిలిచింది.

**గ్లోబల్ పీస్ ఇండెక్స్ (GPI) 2025**

**అట్టడుగున ఉన్న 5 దేశాలు**

| ర్యాంక్ | దేశం | ప్రాంతం | స్కోరు |
|---|---|---|---|
| 163 | రష్యా | యూరప్/ఆసియా (యురేషియా) | 3.441 |
| 162 | ఉక్రెయిన్ | యూరప్ | 3.434 |
| 161 | సూడాన్ | ఆఫ్రికా | 3.323 |
| 160 | డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో | ఆఫ్రికా | 3.292 |
| 159 | యెమెన్ | మధ్యప్రాచ్యం | 3.262 |

**ముఖ్య ఫలితాలు**




## గ్లోబల్ పీస్ ఇండెక్స్ - 2025

- GPI స్కోర్‌లు అత్యంత శాంతియుతంగా సూచించే 1 నుండి 5 వరకు ఉంటాయి, అత్యల్ప శాంతియుతంగా సూచించే 5 వరకు ఉంటాయి.

**గ్లోబల్ పీస్ ఇండెక్స్-2025లో టాప్ 5 దేశాలు**

| ర్యాంక్ | దేశం | ప్రాంతం | స్కోరు |
|---|---|---|---|
| 1 | ఐస్లాండ్ | యూరప్ | 1.095 |
| 2 | ఐర్లాండ్ | యూరప్ | 1.260 |
| 3 | న్యూజిలాండ్ | ఓషియానియా | 1.282 |
| 4 | ఆస్ట్రియా | యూరప్ | 1.294 |
| 5 | స్విట్జర్లాండ్ | యూరప్ | 1.294 |
| 115 | భారతదేశం | ఆసియా | 2.229 |

గ్లోబల్ పీస్ ఇండెక్స్-2025లో

- ప్రపంచ శాంతియుత సగటు స్థాయి 0.36% క్షీణించిందని సూచిక చూపిస్తుంది. గత 17 సంవత్సరాలలో శాంతియుతంగా క్షీణించడం ఇది 13వ సారి. ఈ ప్రపంచ శాంతి నివేదిక ద్వార 74 దేశాలు శాంతియుత పరిస్థితులు మెరుగుపడగా, 87 దేశాలు శాంతియుతంగా క్షీణించాయి. స్విట్జర్లాండ్ కాకుండా టాప్ 5 దేశాలు కూడా ఇండెక్స్ యొక్క మొదటి సంవత్సరంలో అత్యంత శాంతియు తమైన పది దేశాలలో స్థానం పొందాయి.
- ప్రపంచ శాంతి సూచికలో టాప్ 10దేశాలలో ఏకైక ఆసియా దేశంగా సింగపూర్ (6వ స్థానంలో ఉంది), తరువాత పోర్చుగల్ (7వ స్థానంలో), డెన్మార్క్ (8వ స్థానంలో), స్లోవేనియా (9వ స్థానంలో) మరియు ఫిన్లాండ్ (10వ స్థానంలో) ఉన్నాయి.
- బంగ్లాదేశ్ (123వ స్థానంలో), పాకిస్తాన్ (144వ స్థానంలో) మరియు ఆఫ్ఘనిస్తాన్ (158వ స్థానంలో) కంటే దక్షిణాసియా ప్రాంతంలో భారతదేశం మెరుగైన పనితీరును కనబరిచిందని సూచిక చూపిస్తుంది.

**గ్లోబల్ పీస్ ఇండెక్స్ (GPI) 2025-భారతదేశం పనితీరు**

| సంత్సరం | ర్యాంకు |
|---|---|
| 2025 | 115 |
| 2024 | 116 |
| 2023 | 126 |
| 2020 | 139 |
| 2019 | 141 |

- భారతదేశం 2024తో పోలిస్తే శాంతియుత స్థాయిలో 0.58% మెరుగుదలను చూపించింది. అయినప్పటికి భారత్ సరిహద్దు ఉద్రికతలు, స్థానిక అశాంతి, ఉగ్రవాదుల దాడులు, ప్రాంతీయ సంఘర్షణలను వంటి సవాళ్ళను ఎదుర్కోంటున్నది.
- నేరం, రాజకీయ స్థిరత్వం మరియు ఉగ్రవాద ప్రభావం యొక్క అవగాహనతో సహా తొమ్మిది సూచికలు మెరుగుపడటంతో, తొమ్మిది సూచికలు అలాగే ఉన్నాయి మరియు మూడు సూచికలు క్షీణిస్తున్నాయి.
- ఆస్ట్రేలియాలోని సిడ్నీ ప్రధాన కార్యాలయంగా ఇన్స్టిట్యూట్ ఫర్ ఎకనామిక్స్ అండ్ పీస్ (IEP) 2007లో ఏర్పాటు చేయబడింది. ఈ సంస్థ స్థాపకుడు & ఎగ్జిక్యూటివ్ చైర్మన్-స్టీవ్ కిల్లెలియా.

**ప్రాంతాల వారీగా ప్రపంచ శాంతి**

- ప్రాంతీయంగా, మధ్యప్రాచ్యం మరియు ఉత్తర ఆఫ్రికా (MENA) ప్రపంచవ్యాప్తంగా అత్యల్ప శాంతియుత ప్రాంతంగా మిగిలి పోయింది మరియు ప్రపంచంలోని పది అత్యల్ప శాంతియుత దేశాలలో నాలుగు దేశాలకు ఇది నిలయం.
- బంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్‌లలో శాంతియుతతలో గణనీయమైన తగ్గుదల కారణంగా, అన్ని ప్రాంతా లలో అత్యధిక సగటు క్షీణతను నమోదు చేసిన దక్షిణాసియా, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా రెండవ అత్యల్ప శాంతియుత ప్రాంతంగా ఉంది. ఉప-సహారా ఆఫ్రికా కూడా శాంతియుతలో క్షీణతను నమోదు చేసింది, దాని సగటు స్కోరు 0.17% తగ్గింది.
- దీనికి విరుద్ధంగా, ప్రపంచంలోనే మెరుగుదల నమోదు చేసిన ఏకైక ప్రాంతం దక్షిణ అమెరికా, దాని సగటు స్కోరు 0.59% మెరుగుపడింది. ఈ ప్రాంతంలోని పదకొండు దేశాలలో ఎనిమిది దేశాలు మెరుగుపడ్డాయి, పెరూ మరియు అర్జెంటీనా అతిపెద్ద మెరుగుదలను నమోదు చేయగా, కొలంబియా దక్షిణ అమెరికాలో అత్యల్ప శాంతియుత దేశంగా మిగిలిపోయింది. పశ్చిమ మరియు మధ్య ఐరోపా ప్రపంచంలోనే అత్యంత శాంతియుత ప్రాంతంగా కొనసాగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత శాంతియుతమైన పది దేశాలలో ఎనిమిది దేశాలకు ఆతిథ్యం ఇస్తున్నాయి, వాటిలో ఐస్‌లాండ్ కూడా ఉంది, ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యంత శాంతియుత దేశంగా తన స్థానాన్ని నిలుపుకుంది.
- సైనికీకరణ డొమైన్‌లో క్షీణత కారణంగా ఉక్రెయిన్ యుద్ధానికి ప్రతిస్పందనగా అనేక దేశాలు రక్షణ వ్యయాన్ని పెంచాయి. ఆసియా-పసిఫిక్ ప్రపంచ వ్యాప్తంగా రెండవ అత్యంత శాంతియుత ప్రాంతంగా ఉంది, దాని మొత్తం స్కోరు 0.21% తగ్గింది.
- తూర్పుయూరప్, మధ్య ఆసియా ఏ ప్రాంతంలో నైనా రెండవ అతిపెద్ద క్షీణతను చవిచూశాయి, వాటి సగటు 0.77% క్షీణించింది. దీనికి ప్రధాన కారణం ఉక్రెయిన్ మరియు రష్యా మధ్య వివాదం.
- ఇదే సమయంలో మధ్య మరియు ఉత్తర అమెరికా మూడవ అత్యంత శాంతియుత ప్రాంతం, కానీ మొత్తం మీద శాంతియుతలో 0.7% తగ్గుదల కనిపించింది. కెనడా ప్రాంతంలో అతిపెద్ద క్షీణతను, 5.85%, హైతీ ఈ ప్రాంతంలో అతిపెద్ద మెరుగుదలను నమోదు చేసింది.



అనంతారపు కృష్ణయ్య,
డైరెక్టర్
శ్రీ సాయి కోచింగ్ సెంటర్,
కోదాడ, సూర్యాపేట (జిల్లా),
99487 50605

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# డియస్సీ గ్రూప్-1, 2 జె.ఎల్.,

# జాగ్రఫీ



### సూర్యుడు - మరియు గ్రహాలు

**1. ఒక భూభ్రమణం పూర్తి చేయుటకు భూమి తీసుకునే సమయం ఎంత?**

1. 23 గం. 56ని. 4.09 సెకన్లు
2. 24 గంటలు
3. 28 రోజులు
4. 365 రోజులు

**2. భూమి యొక్క సహజ ఉపగ్రహం మరియు భూమి యొక్క కవల అని దేనిని పిలుస్తారు?**

1. ప్లూటో–శని
2. చంద్రుడు–శుక్రుడు
3. చంద్రుడు–గురుడు
4. చంద్రుడు–యముడు

**3. ఉపగ్రహాలు లేనటువంటి గ్రహాలు ఏవి?**

1. బుధుడు – గురుడు
2. బుధుడు–అంగారకుడు
3. బుధుడు–శుక్రుడు
4. బుధుడు–యముడు

**4. గ్రహాలు పరిమాణంలో వరుస క్రమంలో అమర్చండి.**

1. నెప్ట్యూన్, యూరెనస్, శని, గురుడు
2. భూమి, శుక్రుడు, శని, బుధుడు
3. బుధుడు, భూమి, శుక్రుడు, శని
4. గురుడు, శని, భూమి, శుక్రుడు

**5. క్రింది ఉపగ్రహాలలో అతిపెద్ద ఉపగ్రహం?**


1. టైటాన్
2. మిరిండా
3. గనిమెడ
4. ట్రిటాన్

**6. క్రింది వానిని పరిశీలింపుము?**

ప్రతిపాదన (ఎ) ః యురేనస్ (వరుణుడు)

కారణం (ఆర్) ః తూర్పు నుండి పడమరకు భ్రమణం చేస్తుంది.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్)




సరియైన వివరణ కాదు.

3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**7. క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి?**

ఎ. సూర్యుడు ఒక నక్షత్రం.

బి. సూర్యుడు పరిభ్రమణానికి పట్టు సమయం 250 మి. సం.లు.

సి. సూర్యుడు భూమి కంటే 109 రెట్లు పెద్దది.

డి. సూర్యుడు పాలపుంత చుట్టూ తిరుగుటకు పట్టు సమయాన్ని కాస్మిక్ సంవత్సరం అంటారు.

1. ఎ మరియు బి
2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి
4. ఎ,బి,సి మరిడు డి

**8. క్రింది వాటిని జతపరుచుము.**

1. బుధుడు — ఎ. ఉపగ్రహ గ్రహం
2. శుక్రుడు — బి. వేగుచుక్క
3. భూమి — సి. జలయుత గ్రహం
4. అంగారకుడు — డి. ఎరుపు గ్రహం

1. 1–డి,2–సి,3–బి,4–ఎ
2. 1–ఎ,2–బి,3–సి,4–డి
3. 1–సి,2–బి,3–డి,4–ఎ
4. 1–ఎ,2–డి,3–బి,4–సి

**9. ఏ గ్రహాన్ని ఉదయం తార–సంధ్యాతార అని పిలుస్తారు?**

1. బుధుడు
2. గురుడు
3. శుక్రుడు
4. శని

**10. ఉపగ్రహాలు ఎక్కువగా ఉన్న గ్రహాలను వరుసక్రమంలో అమర్చండి?**

1. శని, గురుడు, యురేనస్, నెప్ట్యూన్
2. గురుడు, అంగారకుడు, శని, బుధుడు
3. శని, యురేనస్, గురుడు, నెప్ట్యూన్
4. శని, నెప్ట్యూన్, యురేనస్, గురుడు

**జవాబులు ః**

1)1, 2)2, 3)3, 4)4, 5)3, 6)1, 7)4, 8)2, 9)3, 10)1.

| అంశము | సూర్యుడు | బుధుడు | శుక్రుడు | భూమి | అంగారకుడు/ కుజుడు | బృహస్పతి/ గురుడు | శని | యురేనస్ | నెప్ట్యూన్ |
|---|---|---|---|---|---|---|---|---|---|
| భ్రమణం | 25 రోజులు | 158 రోజులు | 243 రోజులు | 23 గం. 56 ని.ల 4.09 సె. | 24 గం. 37 ని. | 9 గం. 45 ని. | 10 గం. 14 ని. | 10 గం. 45 ని. | 15 గం. 45 ని. |
| పరిభ్రమణం | 250 మిలియన్ సం.లు | 88 రోజులు | 223 రోజులు | 365 1/4 రోజులు | 687 రోజులు | 12 సం.లు | 29 సం.లు | 84 సం.లు | 264 సం.లు |
| సూర్యుని నుండి దూరం (మి.కి.మీ.) | | 58 మి.కి.మీ. | 108 మి.కి.మీ. | 149.5 మి.కి.మీ. | 228 మి.కి.మీ. | 778 మి.కి.మీ. | 1427 మి.కి.మీ. | 2870 మి.కి.మీ. | 4496 మి.కి.మీ. |
| ఉపగ్రహాలు | | లేవు | లేవు | 1. చంద్రుడు | 1. ఫోబస్ 2. డెమోస్ | 79. గనిమెడా (ఉపగ్రహాల్లో పెద్దది) | 82 ముఖ్యమైనది టైటాన్ | 27 ముఖ్యమైనవి ఉమ్రాబీల్, మిరిండా, ఏరియల్, టిటానియా | 14 ముఖ్యమైనది ట్రిటాన్ |
| పరిమాణం | | 8వది అతి చిన్నది | 6వది | 5వది | 7వది | 1వది అతి పెద్దది | 2వది | 3వది | 4వది |
| | సూర్యుని యొక్క వయస్సు దాదాపు 5-6 బిలియన్ సంవత్సరాలు | దీన్నే 'అపోలో' అని బ్లూ ప్లానెట్ అని అంటారు. దీనినే ఉపగ్రహ గ్రహంగా కూడా పిలుస్తారు. | దీనిని ఉదయతార/ సంధ్యాతార అని పిలుస్తారు. అత్యంత గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ గల గ్రహం. దీనినే భూమి యొక్క కవల అంటారు. | దీనిని జీవగ్రహం, జలయుత గ్రహం, నీలిగ్రహం అంటారు. | ఎరుపు గ్రహం అరుణ గ్రహం | ఎర్రటి మచ్చలు గల గ్రహం. నక్షత్ర గ్రహం అని పిలుస్తారు. | అతి తక్కువ సాంద్రత గల గ్రహం. క్రయెల్ ప్లానెట్, గోల్డెన్ ప్లానెట్, ఆరెంజ్ ప్లానెట్. | గ్రీన్ ప్లానెట్ గతి తప్పిన గ్రహం | అతి శీతల గ్రహం. ఎప్పుడూ మంచుచే కప్పబడి ఉంటుంది. |



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ

## GENERAL KNOWLEDGE (CURRENT AFFAIRS) FOR ALL COMPITATIVE EXAMS

(Continued from previous issue...)

13)who is the winner of ABEL prize 2025?

A) Mithun Chakraborty
B) Sanjay Malhotra
C) Poonam Gupta
D) Masaki Kashiwara

14)Which is correct?

A) In 2025 ICC Champions Trophy Final Match India defeated New Zealad by 4 Wickets
B) India wins ICC Champions Trophy 3 times

1. A only
2. B only
3. both A and B
4. A , B are wrong

15) The world chess championship 2024 was held in ?

1)India 2)china
3)singapore 4)America

16) who is the world women's chess champion 2025?

1)ju wenjun 2)Tan jhongi
3)Hampi 4)Harika

17) who is the Man of the series in ICC CHAMPIONSHIP 2025?

A)Kohli
2) Rohit Sharma
3) Rachin Ravindra
4) Rvindra Jadeja

18) No.of people got padmavibhushan in 2025?

A)9 B) 8
C) 7 D) 6

19) Total no. of Padma awards announced 2025?

A)136 B)137
C)138 D)139

20).The International Olympic Committee (IOC) New President kirsty Coventry belongs to which country?

A)America B) England
C) Zimbabwe D)Canada


ANSWERS

13)D 14)C 15)C 16)C 17)A 18)C 19)C 20)D



Y. Mallikharjuna Rao
MPPS Kottapalli,
Palnadu Dist.

## APPSC EO EXAM SPECIAL



1) శ్రీరామచంద్రుని ధనస్సు పేరు : కోదండం.
2) శివుని విల్లు పేరు : పినానకము.
3) అర్జునుని శంఖం పేరు : దేవదత్తం.
4) విష్ణుమూర్తి గధ పేరు : కౌమోదకి.
5) శ్రీకృష్ణుని శంఖం పేరు : పాంచజన్యం.
6) అర్జునుని ధనస్సు పేరు : గాండీవము.
7) విష్ణుమూర్తి ధనస్సు పేరు : షార్ఙ్గము.
8) నారదని వీణ పేరు : మహతి.
9) సీతమ్మ శిరోభూషణం : చూడామణి.
10) విష్ణుమూర్తి రత్నం పేరు : కౌస్తుభం.
11) విష్ణుమూర్తి మాల పేరు : వైజయంతి.
12) దేవేంద్రుని ఆయుధం : వజ్రాయుధం.
13) శివుని ఆభరణాల పేరు : నాగాభరణం.
14) శ్రీకృష్ణుని చక్రం పేరు : సుధర్శనం.
15) విష్ణుమూర్తి లాంఛనం పేరు : శ్రీవత్సం.

కొన్ని ముఖ్య దేవతలు మరియు వారి వాహనాలు:

బ్రహ్మ: హంస (హంస)
విష్ణువు: గరుడ (గరుడ పక్షి)
శివుడు: నంది (ఎద్దు)
దుర్గాదేవి: సింహం
సరస్వతి: హంస (హంస)
లక్ష్మి: గుడ్లగూబ
ఇంద్రుడు: ఐరావతం (తెల్ల ఏనుగు)
వాయువు: జింక
గణేశుడు: మౌషిక (ఎలుక)



సూర్య


Previovs Paper

# APPSC Group-2 Mains
# జనరల్ స్టడీస్ పేపర్-2

(గత సంచిక తరువాయి)

**సెక్షన్-ఎ ఇండియన్ & ఏ.పి. ఎకానమీ**

**23. విదేశీ మారకపు విపణి (మార్కెట్) లో ఒకచోట తక్కువ ధరకు కరెన్సీని కొనుగోలు చేసి, అదే సమయంలో మరొకచోట ఎక్కువ ధరకు విక్రయించినపుడు దానిని ఈ ప్రక్రియ అంటారు.**

1. మధ్యవర్తిత్వం (ఆర్బిట్రేజ్) 2. హేతుబద్దీకరణ
3. వర్షాశనము (యాన్యుటీ) 4. సెమి బాంబ్లా

**24. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ అంటే అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎమ్ఎఫ్) యొక్క ద్రవ్యం (కరెన్సీ). ఇది ఏ రూపంలో ఉంటుంది?**

1. కాగితపు కరెన్సీ 2. బంగారం
3. వెండి, బంగారం రెండూ
4. చిట్టా పద్దుల నమోదు (బుక్ కీపింగ్ ఎంట్రీ) మాత్రమే

**25. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విదేశీ మారక ద్రవ్య నిల్వలలో (ఫారిన్ ఎక్స్చేంజ్ రిజర్వ్) (ఎఫ్ఇఆర్) కింది వాటిలో ఏవి చేర్చబడ్డాయి?**

ఎ. విదేశీ కరెన్సీ ఆస్తులు (ఎఫ్సిఏ)
బి. బంగారం
సి. ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు (యస్డిఆర్)
డి. రిజర్వ్ ట్రాంచ్ స్థానం

1. ఎ మరియు బి మాత్రమే
2. బి,సి మరియు డి మాత్రమే
3. ఎ,బి మరియు సి మాత్రమే
4. పైవన్నీ

**26. క్రింది వాటిలో ఏ కారకాలు భారత ఆర్థిక వ్యవస్థలో స్తబ్ధతకు (స్టాగ్ఫ్లేషన్) దోహదం చేయగలవు?**

ఎ. పెరిగిన ప్రభుత్వ వ్యయం కారణంగా అధిక ద్రవ్యోల్బణ ఒత్తిడి.
బి. పారిశ్రామిక ఉత్పత్తిలో క్షీణత మరియు మందగించిన ఆర్థిక వృద్ధి.
సి. మొత్తం డిమాండ్ మరియు వినియోగదారుల వ్యయంలో తగ్గుదల.
డి. ఎగుమతి పోటీతత్వాన్ని తగ్గించటానికి దారితీసిన దేశీయ కరెన్సీ విలువ పెరుగుదల.

1. ఎ మరియు బి మాత్రమే
2. బి మరియు సి మాత్రమే
3. ఎ,సి మరియు డి మాత్రమే
4. పైవన్నీ

**27. ఎకనామిక్ సర్వే, 2023 ప్రకారము భారతదేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ట్రెండ్ను క్రింది వాటిలో ఏ ప్రకటన(లు) వివరిస్తుంది/ వివరిస్తున్నాయి?**

ఎ. ప్రయివేటు రంగం భాగస్వామ్యం తక్కువగా ఉండటంతో ఇది తగ్గింది.
బి. ప్రీపాండెమిక్ స్థాయిలతో పోలిస్తే ఇది పెరిగింది.
సి. టెలికాం రంగం పూర్తిగా సంస్కరించబడిన తర్వాత ఏ ఆర్థిక సంవత్సరంలోనూ తగ్గకుండా వేగంగా పెరిగింది.
డి. బలహీనమైన ప్రపంచ ఆర్థిక పరిస్థితి కారణంగా ఇది తగ్గింది.

1. ఎ మరియు సి మాత్రమే
2. బి మరియు డి మాత్రమే
3. ఎ,బి మరియు సి మాత్రమే
4. డి మాత్రమే.

**28. ప్రపంచీకరణ మరియు భారతదేశంపై దాని ప్రభావం గురించి కింది వాటిలో ఏది నిజం కాదు?**

1. ఇది వస్తువులు మరియు సేవలలో వాణిజ్యాన్ని విస్తరించింది.
2. ఇది విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల అధిక ప్రవాహానికి దారితీసింది.
3. దిగుమతుల పెరుగుదల కంటే ఎగుమతుల పెరుగుదల ఎక్కువ.
4. భారతదేశానికి విదేశీ సాంకేతిక మరియు పెట్టుబడుల అందుబాటును పెంచింది.

**29. కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రణాళికేతర (నాన్ ప్లాన్) ఖర్చుల గురించి క్రింది ప్రకటనలలో ఏది సరైనది?**

1. ఈ ఖర్చు వడ్డీ చెల్లింపులపై
2. ఈ ఖర్చు సైన్స్ & టెక్నాలజీపై
3. ఈ ఖర్చు వ్యవసాయం పై
4. పైవేమీ కాదు.

**30. క్రింది ప్రకటనలో సరైనది (వి) ఏది(వి)?**

ఎ. భారతదేశం యొక్క మొత్తం యస్డిజి స్కోర్ 2023-24 లో 71కి మెరుగుపడింది. ఉత్తరాఖండ్ కేరళతో అగ్రస్థానాన్ని పంచుకుంది. రెండూ భారతదేశం యొక్క మొత్తం యస్డిజి స్కోర్ కంటే ఎక్కువ స్కోర్ చేసాయి.
బి. తాజా యస్డిజి ఇండియా ఇండెక్స్ 2023-24లో, ఆంధ్రప్రదేశ్ ఫ్రంట్-రన్నర్ కేటగిరిలో ఉంచబడింది.
సి. అరుణాచల్ ప్రదేశ్ మరియు మేఘాలయ, ఒక్కోక్కటి 75 కంటే ఎక్కువ స్కోర్లతో అచీవర్ విభాగంలో ఉంచబడ్డాయి.
డి. 2023-24 యస్డిజి ఇండెక్స్లో లక్షద్వీప్ మరియు ఉత్తరప్రదేశ్ జాతీయ సగటు కంటే గణనీయంగా ఎక్కువగా స్కోర్ చేసాయి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే చెప్పుకోదగ్గ పురోగతిని ప్రదర్శించాయి.

1 ఎ,బి మాత్రమే సరైనవి
2. బి,సి మాత్రమే సరైనవి.
3. సి,డి మాత్రమే సరైనవి
4. ఎ,డి మాత్రమే సరైనవి.




**31. ఫ్యాక్టర్ కాస్ట్ వద్ద జిడిపి మరియు మార్కెట్ ధరల వద్ద జిడిపిల మధ్య వ్యత్యాసాలకు ఏ అంశం (లు) కారణం?**

1. ప్రత్యక్ష పన్నులు మరియు సబ్సిడీలు
2. నికర సబ్సిడీల ప్రత్యక్ష పన్నులు
3. పరోక్ష పన్నులు మరియు సబ్సిడీలు
4. ప్రత్యక్ష పన్నులు మరియు తరుగుదల

**32. నిరూపణ (ఎ) - ద్రవ్య విలువ తగ్గింపు వాణిజ్య సమతుల్యత మెరుగుదలకు దారితీస్తుంది.**
**కారణం (ఆర్) - ద్రవ్య విలువ తగ్గింపు ఎగుమతుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది.**

1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం, మరియు (ఆర్) అనేది (ఎ) యొక్క సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం, మరియు (ఆర్) అనేది (ఎ) యొక్క సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం మరియు (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు మరియు (ఆర్) నిజం.

**33. ఫ్యాక్టరీల చట్టం, 1948 ప్రకారం కర్మాగార వ్యవహారాలపై అంతిమ నియంత్రణ కలిగి ఉన్న వ్యక్తిని ఇలా పిలుస్తారు?**

1. ఆక్యుపైయర్
2. మేనేజర్ 3. చైర్మన్
4. మేనేజింగ్ డైరెక్టర్

**34. ప్రతి మేనేజర్ను తన మొత్తం బడ్జెట్ను మొదటి నుండి వివరంగా సమర్థించమని కోరే బడ్జెట్ ప్రక్రియ**

1. ఫంక్షనల్ బడ్జెటింగ్
2. మాస్టర్ బడ్జెటింగ్
3. జీరో-బేస్ బడ్జెటింగ్
4. పైవేమీ కాదు.

**35. జిడిపి డిఫ్లేటర్ అనేది క్రింది వాటి నిష్పత్తి కనుక అది ద్రవ్యోల్బణం యొక్క అత్యంత సమగ్రమైన కొలత**

1. జాతీయ ధరల వద్ద మరియు స్థానిక ధరల వద్ద జిడిపికి
2. వాస్తవ జిడిపికి మరియు నామమాత్ర జిడిపికి
3. తక్కువ ధరల వద్ద మరియు అధిక ధరల వద్ద జిడిపికి
4. ప్రస్తుత ధరల వద్ద మరియు స్థిరమైన ధరల వద్ద జిడిపికి

**36. చెల్లింపుల బ్యాలెన్స్ (బిఓపి)లో అసమతుల్యతను సరిచేయడానికి క్రింది వాటిలో ఏది సాధారణంగా ఉపయోగించబడదు?**

1. కరెన్సీ విలువ తగ్గింపు
2. దిగుమతి సుంకాలను పెంచడం
3. దేశీయ ప్రాజెక్టులపై ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం
4. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్డిఐ) ప్రోత్సహించడం.

**37. ఈ క్రింది ప్రకటనలలో ఏది సరైనది?**

1. చెల్లింపు బ్యాలెన్స్లలో కరెంట్ ఖాతా మరియు మూలధన ఖాతా ఉంటాయి.
2. చెల్లింపు బ్యాలెన్స్లలో మూలధన ఖాతా మాత్రమే ఉంటుంది.
3. చెల్లింపు బ్యాలెన్స్లలో కరంటు ఖాతా మాత్రమే ఉంటుంది.
4. చెల్లింపు బ్యాలెన్స్లలో ఎగుమతి మరియు దిగుమతి ఖాతా మాత్రమే ఉంటుంది.

**38. వాదన (ఎ) - జాతీయ ఆదాయం అంచనాలో బదిలీ ఆదాయాలు చేర్చబడవు.**
**కారణం (ఆర్) - బదిలీ ఆదాయాలు ఫ్యాక్టర్ సేవలకు చెల్లింపులు కావు.**

1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం, మరియు (ఆర్) అనేది (ఎ) యొక్క సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం, మరియు (ఆర్), (ఎ) యొక్క సరైన వివరణ కాదు.
3. (ఎ) సరైనది కాని (ఆర్) సరైనది కాదు.
4. (ఆర్) సరైనది కాని (ఎ) సరైనది కాదు.

**39. జాబితా-1 ని జాబితా-2తో జతపరచి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| ఎ. ద్రవ్య విధానం | 1. పన్ను రేటు |
| బి. ట్రేడ్ పాలసీ | 2. మార్జిన్ |
| సి. క్రెడిట్ పాలసీ | 3. దిగుమతులు మరియు ఎగుమతులు |
| డి. ఆర్థిక విధానం | 4 బ్యాంక్ రేట్ |

కోడ్లు :

1. ఎ-4,బి-3,సి-2,డి-1
2. ఎ-4,బి-2,సి-3,డి-1
3. ఎ-3,బి-2,సి-1,డి-4
4. ఎ-2,బి-1,సి-4,డి-3

**40. ఒకదేశం ఏకకాలంలో ఒకే ఉత్పత్తిని దిగుమతి చేసుకునే మరియు ఎగుమతి చేసే పరిస్థితిని ఈ క్రింది వాటిలో దేన్ని అంటారు?**

1. అంతర్జాతీయ పరస్పర వాణిజ్యం
2. అంతర్గత పరస్పర వాణిజ్యం
3. ఫ్యాక్టర్ రివర్సల్ ట్రేడ్
4. ఇంట్రా-ఇండస్ట్రీ ట్రేడ్

**41. చమురు వినియోగాన్ని నిర్వహించడంలో భారతదేశం ఎలాంటి సవాళ్ళను ఎదుర్కొంటుంది?**

1. దేశీయ ఇంధన డిమాండ్ లేకపోవడం
2. స్థిరమైన అంతర్జాతీయ చమురు ధరలు
3. సరఫరా గొలుసు (సప్లై చెయిన్) అంతరాయాలు మరియు అంతర్జాతీయ చమురు ధరల హెచ్చుతగ్గులు.
4. పుష్కలంగా చమురు నిల్వలు.

**42. 1991 పారిశ్రామిక విధానం ప్రకారం**

1. తప్పనిసరి కన్వర్టబుల్ నిబంధన అన్ని టర్మ్ లోన్లకు వర్తిస్తుంది.
2. తప్పనిసరి కన్వర్టబుల్ నిబంధన 10 సంవత్సరాల కంటే ఎక్కువ టర్మ్ లోన్లకు వర్తిస్తుంది.
3. తప్పనిసరి కన్వర్టబుల్ నిబంధన 10 సంవత్సరాల కంటే తక్కువ టర్మ్ లోన్లకు వర్తిసుంది.
4. తప్పనిసరి కన్వర్టబుల్ నిబంధన ఇకపై వర్తించదు.

**43. భారతదేశంలో అధిక-పవర్ మనీ సప్లై (హెచ్) యొక్క కొలతలో ఆర్బిఐ దేనిని ఉపయోగిస్తుంది?**

1. ప్రజల వద్ద ఉన్న కరెన్సీ మరియు ఆర్బిఐ వద్ద ఉన్న ఇతర డిపాజిట్లు
2. వాణిజ్య బ్యాంకుల నగదు నిల్వలు మరియు ఆర్బిఐ వద్ద ఉన్న ఇతర డిపాజిట్లు
3. ప్రజల వద్ద ఉన్న కరెన్సీ, వాణిజ్య బ్యాంకుల నగదు నిల్వలు మరియు ఆర్బిఐ వద్ద ఉన్న ఇతర డిపాజిట్లు
4. ప్రజల వద్ద ఉన్న కరెన్సీ, వాణిజ్య బ్యాంకుల నగదు నిల్వలు, వాణిజ్య బ్యాంకుల సమయడిపాజిట్లు మరియు ఆర్బిఐ వద్ద ఉన్న ఇతర డిపాజిట్లు

**జవాబులు :**

23)1, 24)4, 25)4, 26)4, 27)4, 28)3, 29)1,
30)1, 31)3, 32)3, 33)1, 34)3, 35)4, 36)3,
37)1, 38)1, 39)1, 40)4, 41)3, 42)4, 43)3

# అంతర్జాతీయం

**జూన్ 30 - జులై 6**

- అమెరికాలో టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ నూతన రాజకీయ పార్టీ 'ది అమెరికా పార్టీ'ని ఏర్పాటుచేశారు.
- ట్రంప్ కలల బిల్లు అయిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'ను ఆమోదించిన మరుక్షణమే తాను రాజకీయ పార్టీని ఏర్పాట్లు చేస్తానని గతంలో మస్క్ ప్రకటించారు. బిగ్ బ్యూటీఫుల్ బిల్లును అమెరికా ఉభయ సభలు ఆమోదించడం, ట్రంప్ ఆ బిల్లుపై సంతకం చేయడం, అది చట్టం రూపం దాల్చడం తో 'ది అమెరికా పార్టీ' ని మస్క్ ఏర్పాటు చేశారు.
- జపాన్‌లోని టొకర దీవుల్లో భూకంపం సంభవించింది. దీని తీవ్రత 5.3గా నమోదైంది.
- జపాన్ సైంటిస్టులు శీతలీకరణ అవసరం లేకుండా నిల్వ చేయగల కృత్రిమ రక్తాన్ని అభివృద్ధి చేశారు.
- మైక్రోసాఫ్ట్ పాకిస్థాన్‌లో తన కార్యకలాపాలను నిలిపివేయాలని నిర్ణయించింది.
- ఐదు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అర్జెంటీనా చేరుకున్నారు.
- వివాదాస్పద ఫోన్ సంభాషణతో థాయిల్యాండ్ ప్రధాని పెటంగ్‌టార్న్ షినవత్రా పై ఆ దేశ రాజ్యాంగ కోర్టు సస్పెన్షన్ విధించింది. థాయ్‌ల్యాండ్ డిప్యూటీ ప్రధాని సూరియా జంగ్‌రంగ్‌రియాంగ్‌కిట్ ఒక్కరోజు కోసం దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఘనా దేశ పార్లమెంటులో ప్రసంగిస్తూ భారత దేశంలో 2,500కుపైగా రాజకీయ పార్టీలు ఉన్నాయని చెప్పారు.
- పదవీచ్యుతురాలైన బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కేసులో ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ ఆ దేశ న్యాయస్థానం తీర్పు చెప్పింది.
- దేశంలోని మౌలిక సదుపాయాలను సైబర్ దాడుల నుంచి కాపాడుకోవడం కోసం సైబర్ డోమ్‌ను నిర్మించాలని జర్మనీ ప్రతిపాదించింది.
- నాసా క్యూరియాసిటీ రోవర్ తాజా ప్రయోగంలో మార్స్‌పై భూగర్భంలో నీరు చాలాకాలం పాటు క్రియాశీలంగా ఉన్నట్లు ఆధారాలు లభించాయి.
- బౌద్ధ సంప్రదాయం ప్రకారమే కొత్త దలైలామా ఎంపిక జరుగుతుందని చైనా పాత్ర ఉండదని టిబెట్ ఆధ్యాత్మిక గురువు 14వ దలైలామా టెంజిన్ గ్యాస్టో తెలిపారు.

# రాష్ట్రీయం

**జూన్ 30 - జులై 6**

- ప్రఖ్యాత హిప్నాటిస్ట్, సైకాలజిస్ట్, వ్యక్తిత్వవికాస నిపుణులు డాక్టర్ పట్టాభి రామ్ (75) గుండెపోటుతో మృతి చెందారు.
- ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఎవరైనా మూడు రోజులకు మించి స్కూల్‌కు రాకపోతే వెంటనే తల్లిదండ్రులకు ఫోన్ చేసి, వివరాలు తెలుసుకోవాలని నిర్ణయించింది.
- ఏపీ బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- తెలుగు అమ్మాయి దంగేటి జాహ్నవి 2029లో అంతరిక్షంలోకి వెళ్లేందుకు వ్యోమగామిగా ఎంపికయ్యారు.
- జనగణన-2027కు సంబంధించిన నోటిఫికేషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.
- సింగరేణి సంస్థ తన 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా మహిళా రెస్క్యూ బృందాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది.
- తెలంగాణ ప్రభుత్వం వ్యాపార సంస్థల్లో ఉద్యోగుల పనివేళలను 8 గంటల నుంచి 10 గంటలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే వారంలో 48గంటల పని మించకూడదని తెలిపింది.

# జాతీయం

**జూన్ 30 - జులై 6**

- ప్రధాని మోదీకి ట్రినిడాడ్ అండ్ టొబాగో అత్యున్నత పౌర పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఆయనను 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో'తో సత్కరించింది. ఈ పురస్కారాన్ని ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రధాని కమ్లా పెర్సద్-బిస్సెస్సర్ ప్రకటించారు
- భారత నావికా దళంలో ఫైటర్ పైలట్‌గా శిక్షణ పొందిన తొలి మహిళగా సబ్ లెఫ్టినెంట్ ఆస్థా పూనియా నిలిచారు
- ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ రాయిటర్స్ అధికారిక ఎక్స్ హ్యాండిల్ భారత్‌లో నిలిపివేశారు.
- బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.
- భారత్‌లో అభివృద్ధి చేసిన మొదటి డెంగ్యూ టీకా త్వరలో అందుబాటులోకి రానుంది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసిన 'టెట్రావాక్స్-విడి' నాలుగు రకాల డెంగ్యూ జ్వరాల నుంచి రక్షణ కల్పిస్తుంది.
- ఎస్సీ, ఎస్టీలకు చెందిన సుప్రీంకోర్టు సిబ్బందికి ప్రత్యక్ష నియామకాలు, ప్రమోషన్లలో రిజర్వేషన్ విధానాన్ని అత్యున్నత న్యాయస్థానం ప్రవేశపెట్టింది.





# వీక్లీ రౌండప్




- భారతీయ రైల్వే కొత్త యాప్ 'రైల్ వన్' యాప్‌ని ప్రారంభించింది. ప్రయాణికులకు ఒకేచోట అన్ని సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో సూపర్ యాప్‌ని తీసుకువచ్చింది.
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 21న ప్రారంభమై ఆగస్టు 21 వరకు కొనసాగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా జూలై 21 నుంచి రాజ్యసభ 268వ సెషన్ ప్రారంభం కానుంది.
- ఆరేళ్ల తెగ్‌బీర్ సింగ్ రష్యాలో అతిపెద్ద శిఖరం మౌంట్ ఎల్‌బ్రుస్‌ను అధిరోహించాడు. ఆ పర్వతం సుమారు 5642 మీటర్ల ఎత్తు ఉంది.
- మిస్సైల్ సామర్థ్యం కలిగిన యుద్ధనౌక ఐఎన్ఎస్ తమల్ జలప్రవేశం చేసింది. భారతీయ నౌకాదళం కోసం దీన్ని రష్యాలో నిర్మించారు
- బయోలాజికల్ ఈ సంస్థ హెచ్‌పీవీ9 వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేయనున్నది. దీని కోసం చైనీస్ కంపెనీ రెక్‌బయోతో ఒప్పందం కుదుర్చుకున్నది.
- జన గణన తొలి దశలో భాగంగా ఇండ్ల నమోదు 2026 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమవుతుందని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా తెలిపారు.
- తన వారసుడిని ఎంపిక చేసుకునే అధికారం దలైలామాకే ఉంటుందని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు చేసిన వ్యాఖ్యలపై చైనా అభ్యంతరం వ్యక్తం చేసిన దరిమిలా మతానికి సంబంధించిన వ్యవహారాలపై తాము ఎటువంటి వైఖరి తీసుకోలేదని భారత్ స్పష్టం చేసింది.
- సుమారు 250 మంది బంగ్లాదేశ్ అక్రమ వలసదారులను గుజరాత్ పోలీసులు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి చేతులు కట్టేసి ప్రత్యేక విమానంలో ఢాకా తరలించారు.
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో నాలుగో అతిపెద్ద దేశంగా నిలిచిన భారత్.. అత్యంత సామాజిక సమానత్వం ఉన్న దేశాల్లోనూ నాలుగో స్థానంలో నిలిచింది.
- ట్రినిడాడ్, టుబాగో దేశంలో నివసిస్తున్న భారత సంతతి ప్రజల్లో ఆరో తరం వారికి కూడా ప్రవాస భారతీయ పౌరసత్వ ఓసీఐ కార్డులు ఇవ్వనున్నట్లు ఆ దేశ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు.

# విద్య, ఉద్యోగ సమాచారం




**అగ్నివీర్ వాయు**

భారత వైమానిక దళంలో అగ్నివీర్ వాయు (Agniveer Vayu) కోసం 02/2026 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ రిక్రూట్‌మెంట్ పోస్టుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ జూలై 11, 2025 నుంచి ప్రారంభమవుతుంది. జూలై 31, 2025 వరకు అప్లై చేసుకోవచ్చు.

**ముఖ్యమైన తేదీలు**

- దరఖాస్తు ప్రారంభ తేదీ: జూలై 11, 2025
- దరఖాస్తు చివరి తేదీ: జూలై 31, 2025
- పరీక్ష తేదీ: సెప్టెంబర్ 25, 2025
- దరఖాస్తు రుసుము- జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఎస్టీ: రూ. 550/-
- దరఖాస్తు రుసుమును డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్ లేదా యూపీఐ ద్వారా చెల్లించవచ్చు.

**వయో పరిమితి**

- కనిష్ట వయస్సు: 17.5 సంవత్సరాలు
- గరిష్ట వయస్సు: 21 సంవత్సరాలు
- పుట్టిన తేదీలు: జూలై 2, 2005 నుంచి జనవరి 2, 2009 మధ్య జన్మించిన వారు అర్హులు.

**విద్యార్హతలు**

- ఈ రిక్రూట్‌మెంట్‌కు అభ్యర్థులు దరఖాస్తు చేయడానికి 10+2 (ఇంటర్మీడియట్)లో గణితం, ఫిజిక్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. మొత్తం 50% మార్కుల్లో ఇంగ్లీష్‌లో 50% మార్కులు సాధించాలి. లేదా డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్: మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, కంప్యూటర్ సైన్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ లేదా ఐటీలో 3 సంవత్సరాల డిప్లొమా చేసి ఉండాలి.
- వొకేషనల్ కోర్సు

ఫిజిక్స్, గణితం నాన్-వొకేషనల్ సబ్జెక్టులుగా ఉన్న 2 సంవత్సరాల వొకేషనల్ కోర్సులో మొత్తం 50%



మార్కులు, ఇంగ్లీష్‌లో 50% మార్కులు సాధించాలి.

అభ్యర్థులు దరఖాస్తు చేయడానికి ముందు అధికారిక నోటిఫికేషన్‌ను పూర్తిగా చదవాలి.

**దరఖాస్తు విధానం**

అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి. అధికారిక వెబ్‌సైట్ ద్వారా జూలై 31, 2025 లోపు అప్లై చేసుకోవాలి.

**ఎంపిక విధానం**

అగ్నివీర్ వాయు రిక్రూట్‌మెంట్ కోసం ఎంపిక ప్రక్రియలో కింది దశలు ఉన్నాయి

- ముందుగా ఆన్‌లైన్ రాత పరీక్ష నిర్వహిస్తారు. అర్హత ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ పరీక్ష రాయాలి.
- పరీక్షలో అర్హత సాధించిన వారికి ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ నిర్వహిస్తారు
- ఆ తర్వాత అడాప్టబిలిటీ టెస్ట్ 1: మానసిక సామర్థ్యం పరీక్ష
- అడాప్టబిలిటీ టెస్ట్ 2: సమూహ చర్చలు, ఇతర పరీక్షలు నిర్వహిస్తారు
- మెడికల్ ఎగ్జామినేషన్: వైద్య పరీక్షలు నిర్వహించబడతాయి

**ఫైనల్ మెరిట్ లిస్ట్:** అన్ని దశలలో పనితీరు ఆధారంగా తుది జాబితా తయారు చేయబడుతుంది

- ఈ పోస్టులకు ఎంపికైన వారికి మొదటి ఏడాదిలో నెలకు రూ. 30,000, రెండో సంవత్సరం రూ.33,000, మూడో సంవత్సరం రూ.36,500, నాలుగో ఏడాది రూ.40 వేలు అందిస్తారు.

**ఈఏపీసెట్ కౌన్సెలింగ్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఇంజనీరింగ్, ఫార్మసీ కోర్సుల ప్రవేశాలకు సంబంధించి ఈఏపీసెట్ కౌన్సెలింగ్ జులై 7న ప్రారంభమైంది. రిజిస్ట్రేషన్లు, ఫీజు చెల్లింపులు జులై 7 నుంచి 16వ తేదీ వరకు ఉంటాయి. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జులై 17వ తేదీ వరకు ఉంటుంది. ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల ఎంపికకు నిర్వహించే ఈఏపీసెట్ వెబ్ ఆప్షన్ల నమోదు జులై 13 నుంచి 18 వరకు నిర్వహించనున్నారు. వెబ్ ఆప్షన్లలో మార్పుకు జులై 19న అవకాశం ఇస్తారు.

జులై 22వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. జులై 23 నుంచి 26వ తేదీ వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. తరగతులు ఆగస్టు 4, 2025వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. కాగా మొదట ప్రకటించిన షెడ్యూల్ మేరకు వెబ్ కౌన్సెలింగ్ నమోదు జులై 10న జరగాల్సి ఉండగా దాన్ని జులై 13కు మార్చారు.

**తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల**

తెలంగాణ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఐసెట్ ఫలితాలను విడుదల చేశారు. అధికారిక వెబ్‌సైట్ నుంచి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**తెలంగాణ టెట్ 2025 ప్రాథమిక ఆన్సర్ కీ**

తెలంగాణలో గత నెలలో నిర్వహించిన టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ జూన్ సెషన్) 2025 ప్రాథమిక ఆన్సర్ కీ విడుదలైంది. ఆన్సర్ కీతోపాటు రెస్పాన్స్‌షీట్లను కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసి వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆన్సర్ కీపై అభ్యంతరాలను జులై 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ పంపించడానికి అవకాశం ఉంది.